## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    సోమవారం 29 జులై 2024    పేజీలు : 4 వెల : రూ.2


## ఘనంగా మహాలక్ష్మి దిష్టికుంభ కార్యక్రమం



**వేములవాడ జులై 28 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ పట్టణంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన మహాలక్ష్మి దిష్టికుంభం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఆలయ అర్చకులు, నిర్వాహకులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు.అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.లోక కల్యాణం జగరగలని వారు చేస్తున్న కార్యక్రమం అభినందనీయం అన్నారు..ఆషాడమాసంలో పల్లె నుంచి మొదలకొని పట్నం వరకు బోనాలు సమర్పించడం మన సంప్రదాయనికి ప్రతీక అన్నారు. ఆధ్యాత్మిక చింతనలో,సామాజిక సేవలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు.అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురిసి రైతు వర్గంతో పాటు అందరూ బాగుండాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రభుత్వ విప్ ను పట్టణ ఆర్యవైశ్య సభ్యులు ఘనంగా సన్మానించారు.

## మృతుడి కుటుంబానికి సహాయం



**జమ్మికుంట, జూలై 28( మన వార్త ప్రతినిధి):**గౌడ కులస్తులు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.వృత్తి రీత్యా తాడిచెట్లు ఎక్కి జీవనం సాగించే గౌడ కులస్తులు నిత్యం ప్రమాదాలు జరగడం కొంత బాధ కలిగిస్తుందని,ఇటీవల జమ్మికుంట మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో మాచర్ల నాగేశ్వర్ గౌడ్ మృతి తీవ్ర బాధను కలిగించిందని,వారికి అండగా నిలవాలని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని చేశారు.ప్రభుత్వం వెంటనే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్,జమ్మికుంట మండల అధ్యక్షుడు పూదరి విజయ్ గౌడ్,వీణవంక మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్,ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు మోటాపోతుల దేవేందర్ గౌడ్,వీరస్వామి గౌడ్,సాంబయ్య గౌడ్,ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు బోనం సమర్పించి

### మొక్కులు తీర్చుకున్న వేపలగడ్డ గ్రామ ప్రజలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 28 (మన వార్తా ప్రతినిధి)** వేపలగడ్డ గ్రామంలో ఆశాడం మాసం ఆదివారం గ్రామదేవతలు ముత్యాలమ్మ యెర్రమ్మ అమ్మవార్లకు బోనాలు సర్పించారు .ఉదయం నుంచి ఇల్లు వాకిలి శుభ్ర పరుచుకోనీ మామిడి ఆకుల తో వేప ఆకుల తో తోరణాలు కట్టి బోనం ఎత్తుకుని ఊరు వాడ పిల్లలు పెద్దలు మహిళలు ముసలివారు అందరూ ఊరేగింపుగా అమ్మల ఆలయాలకు వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు తల్లులను ప్రతి ఒక్కరూ శుకసంతోషలతో బొగ భాగ్యాలతో సిరి సంపదలతో తులతూగుతూ మా పిల్లా పాపల ను చల్లగా ఉండాలనీ అమ్మలను కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి సంఘాలపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు



**హన్మకొండ,జూలై 28 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్)** ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్య అసోసియేషన్ క్షమాపణలు చెప్పాలి.ప్రైవేట్ జూనియర్ కళాశాలలు చేస్తున్న విద్యా వ్యాపారికరణకు వ్యతిరేకంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒకే కళాశాలకు అనుమతి పొంది అనేక అనుమతి లేని బ్రాంచ్ లు ఏర్పరచుకొని విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నటువంటి కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాల ల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు విద్యశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయిన క్రమంలో,ఉలిక్కిపడినటు వంటి ప్రైవేటు జూనియర్ కాలేజీల యజమాన్యాలు విద్యార్థి సంఘాల నాయకులపై అసత్య ఆరోపణలు వేసి విద్యార్థి సంఘాల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేయడాన్ని ఖండిస్తూ ఆదివారం రోజున యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం అసోసియేషన్ హన్మకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అనుమతి లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలపై పోరాటం చేస్తున్నటువంటి విద్యాసంఘాల నాయకులపై అసత్య ఆరోపణలు చేయడానికి విద్యార్థి సంఘాల నాయకులు ఖండించారు.భవిష్యత్ కార్యాచరణను రేపు ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు రోహిత్ , ఏ.బి.ఎస్.ఎఫ్ నాయకులు హర్షం చరణ్,ఇప్ప భారత్ ప్రణయ్, బి.ఎస్.ఎఫ్ నాయకులు దాసరి అఖిల్,అరిస్టాటిల్, సృజన్,మల్లేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**జహీరాబాద్, జులై 28(మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జహీరాబాద్ పట్టణం పద్మశాలి భవన్ లో నిర్వహించిన ఈ శిభిరంలో విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. మెడీవిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో జహీరాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. పేద ప్రజలకు, వృద్ధులకు మేలు కలుగుతుందనే ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేసినట్టు జనార్ధన్ తెలిపారు. అవసరం అయిన వారికి శస్త్ర చికిత్స సైతం ఉచితంగా చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రాజేందర్, కోశాధికారి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు అజిమోదిన్, ప్రచార కార్యదర్శి చంద్రశేఖర్, కార్య నిర్వాహక సభ్యులు నర్సింలు, రాచయ్య, బస్వరాజు, బాగారెడ్డి ఈశ్వరప్ప వీరన్న, గడ్డం నరేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన పేద ప్రజల బ్రతుకులు మారడం లేదు



**- డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించకుండా కాంగ్రెస్ సర్కారు కాలయాపన...**

**- రాష్ట్రంలో అటకెక్కిన లబ్ధిదారుల లక్కీ డ్రా...**

**- కనీసం చొరవ చూపని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి...**

**- పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోతుంది...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 29, (మనవార్త)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ వెంకటాపురం గ్రామంలో స్థానికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు అని చెప్పిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం, స్థానికేతరులైన అనర్హులకు కేటాయించి పేదలను మోసం చేసిందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పే మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఘట్కేసర్ మండలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికులకే కేటాయించాలని గతంలో ఉద్యమాలు చేసిన ప్రభుత్వాలు పట్టనట్టే వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.పేద ప్రజల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందిని స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కనీసం చొరవ చూపడం లేదని ఓటేసి గెలిపించిన ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని త్వరలోనే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేసి ధర్నాని మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిండు రామారావు ముదిరాజ్, కార్యదర్శి వినోద్ ముదిరాజ్, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి నరేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్ గౌడ్, యాదగిరి,మహిళలు పాల్గొన్నారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


### వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షునిగా

## అక్రం పాషా ఎన్నిక



వేములవాడ, జూలై 28 (మన వార్త ప్రతినిధి నందు రావు): వేములవాడ ముస్లిం కమిటీ అధ్యక్షునిగా మహమ్మద్ అక్రం పాష భారీ మెజారిటీతో గెలుపొందారు. ఆదివారం జరిగిన పట్టణ ముస్లిం కమిటీ ఎన్నికల్లో అక్రం పాషా సమీప ప్రత్యర్థి సయ్యద్ రసూల్ పై సుమారు 265 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల నిర్వహకులు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షాహిద్ గెలుపొందినట్లు ధృవీకరించారు. కోశాధికారిగా మహమ్మద్ ముషాహిద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు ప్రకటించారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ ముస్లిం కమిటీ ఎన్నికలు జరిగాయి. 783 ఓట్లు పోలయ్యాయి. ఇందులో అక్రం పాషా కు 465 ఓట్లు వచ్చాయి. రసూల్ కు 200 పై చిలుకు ఓట్లు లభించాయి. మూడవ అభ్యర్థి యూసుఫ్ 103 ఓట్లు వచ్చినట్లు ప్రకటించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం, సంఘం బలోపేతం కోసం ఆహర్నిశలు కృషి చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన షాహిద్ పాషా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. కోశాధికారిగా ఎన్నికైన ముషాహిద్ పట్టణ ముస్లిం కమిటీ సర్వతో ముఖాభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించిన కమిటీ సభ్యులకు ప్రజలు అభినందనలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా బందోబస్తు నిర్వహించిన పోలీసులకు ముస్లిం సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

